పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

షాబాద్, అక్టోబర్ 25: పశువుల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తలు పాటించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని మన్‌మర్రి, ఉబ్బగుంట, చందనవెల్లి గ్రామాల్లో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువులు అనారోగ్యానికి గురికాకముందే రైతులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది బలరాం, కృష్ణ, శ్రీనివాస్, సుధాకర్, బాల్‌రాజ్, శ్రీకాంత్, రాణి, రైతులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

మంచాల : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారిణి వి.సుధారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి లింగంపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మాట్లాడుతూ.. పాడి రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు రాఘవేందర్, ఎ.శ్రీశైలం, వంశీ పాల్గొన్నారు.

మంచాల : లింగంపల్లిలో గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న వైద్యాధికారిణి సుధారెడ్డి

షాబాద్: మన్‌మర్రిలో పశువుకు టీకా వేస్తున్న స్రవంతి

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

ఆమనగల్లు, అక్టోబర్ 25: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక జంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశాడు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ జంగయ్య, కేఎన్‌ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, ఖాదర్, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, తాళ్ల రవీందర్, రమేశ్, ఫిరోజ్, కొండల్, శ్రీను ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధి దాతలు సహకరించాలి

విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు తదితర సామగ్రి అందజేస్తున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, దాత సందీప్‌గౌడ్

షాబాద్, అక్టోబర్ 25: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని షాబాద్ మండల విద్యాశాఖ అధికారి డి. లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన దాత సందీప్‌గౌడ్ రూ.35వేలు ఖర్చు చేసి విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, లైబ్రరీ ర్యాకులు, సౌండ్ బాక్సు, గ్రీన్ బోర్డు తదితర సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల ప్రోత్సాహం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజూనాయక్, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

యాదయ్య (ఫైల్)

యాచారం, అక్టోబర్25: అనారోగ్య కారణాలతో ఓ యువకుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సీఐ కృష్ణంరాజు కథనం ప్రకారం.. మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన పోలె యాదయ్య (38) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇటీవల అనారోగ్య సమస్యలు అధికమవడంతో మనస్తాపానికి గురైన అతడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ చేసిన నాయకులు

మొయినాబాద్, అక్టోబర్25 : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి కష్టమైన ఇష్టంతో విద్యను అభ్యసించాలని బాకారం మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, నాయకులు నారాయణపురం మహేందర్‌ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని బాకారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు విజయం స్వచ్ఛందం సంస్థ చైర్మన్ విజయ నేతృత్వంలో శుక్రవారం టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ చేవెళ్ల అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ వెంకటేశ్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు శివయ్య, భగీరథ, శ్రీనివాస్, రజిత, విక్రమ్, ప్రకాశ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వచ్ఛతను పాటిస్తాం

స్వచ్ఛభారత్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 25: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విభాగం, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

చెకిముఖి సైన్స్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

మాడ్గుల, అక్టోబర్ 25 : చెకుముఖి సైన్స్ సంబురాలను సక్సెస్ చేయాలని మాడ్గుల ఎంఈవో సర్దార్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఇర్విన్ జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులతో కలిసి ఆయన చెకుముఖి సైన్స్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు పార్వతాలు మాట్లాడుతూ .. ఈ సైన్స్ టాలెంట్ టెస్టు పరీక్షలు నవంబర్ 21న మండల స్థాయిలో.. నవంబర్ 28న జిల్లా స్థాయిలో, డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో జరుగుతాయ న్నారు. కార్యక్రమంలోని ఉపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, బాలూనాయక్, శ్రీలక్ష్మి సరళాదేవి పాల్గొన్నారు.

ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాలశంకర్

కలెక్టర్‌ను కలిసిన ఎంపీడీవో సంఘం జిల్లా నాయకులు

మంచాల, అక్టోబర్ 25: ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మంచాల ఎంపీడీవో ఎ. బాలశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ.బాలశంకర్, ప్రధాన కార్యదర్శిగా మొయినాబాద్ ఎంపీడీవో బి.సంధ్య, కోశాధికారిగా తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా శంషాబాద్ ఎంపీడీవో మున్నితో పాటు కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్, హిమబిందు, సుజాత నాయక్‌లను ఎన్నుకున్నట్లు బాలశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సంఘం అసోసియేషన్ సభ్యులు రంగారెడ్డి కలెక్టర్ శశంక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలశంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎంపీడీవోల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

బుగ్గజాతర ఏర్పాట్ల పరిశీలన

జాతరకు చేపట్టాల్సిన పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

మంచాల, అక్టోబర్ 25: మండల పరిధిలోని ఆరుట్లలో ఉన్న బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర నవంబర్ 15నుంచి ప్రారంభం కానున్నందున ఆలయ ఆవరణలో చేపట్టాల్సిన పనులను శుక్రవారం మంచాల ఎంపీడీవో బాలశంకర్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్‌లతో పాటు గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. నవంబర్ 15నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అక్కడ చేపట్టవల్సిన పనులను తెలుసుకున్నట్లు చెప్పారు. జాతరకు ముందే అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి అక్కడ చేపట్టవల్సిన పనులను చర్చించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన వసతులపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

ఆసరా పింఛన్లు పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 25 : కాంగ్రెస్ సర్కారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఆసరా పింఛన్లు వెంటనే పెంచాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని ఎంఎంగార్డెన్‌లో ఆసరా పింఛన్లపై దివ్యాంగులతో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసరా పింఛన్లు పెంచేవరకు పోరాటం ఆపేదిలేదని అన్నారు. వెంటనే ఆసరా పింఛన్లు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వీఎచ్‌పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు శ్రీనివాస్, బాలరాజు, సంజీవ, భానుప్రసాద్‌తో పాటు పాల్గొన్నారు.

ఎల్ ఈడీ దీపాలు ఏర్పాటు

ఎల్ ఈడీ లైట్లను చూపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచాల, అక్టోబర్ 25: భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధుల నుంచి మంజూరైన 28ఎల్ఈడీ లైట్లను శుక్రవారం మంచాల మండలం జాపాల గ్రామంలో ప్రధాన రోడ్ల వెంట ఉన్న స్తంభాలకు ఎల్ఈడీ వీధిదీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దశరథ మాట్లాడుతూ.. గ్రామంలోని కొన్ని వార్డుల్లో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ఎల్ఈడీ లైట్లను మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష, మహేశ్‌గౌడ్, వెంకటేశ్, మల్లేశ్, జంగయ్య, రాములు పాల్గొన్నారు.

వైద్యులు దేవుళ్లతో సమానం

మండల కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆస్పత్రిలో మొదటి ఏడాది ఎంబీబీఎస్ విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైద్యులు దేవుళ్లతో సమానమన్నారు. అకాడమీలో ప్రతిభను చాటిన మొదటి మూడు స్థానాల విద్యార్థులకు నగదు అందజేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. - చేవెళ్లటౌన్, అక్టోబర్ 25

సంచార జాతులకు ప్రభుత్వ పథకాలను వర్తింపచేయండి

షాద్‌నగర్, అక్టోబర్25: సంచార జాతులను గుర్తించి అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని సంచార జాతుల సంఘం నాయకులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశురామ్‌కు వినతి పత్రం అందజేశారు. వేలాది కుటుంబాలు సంచార జాతులుగా జీవనోపాధి పొందుతున్నారని, వారిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఇప్పటి వరకు ఎలాంటి పథకాలు రావడం లేదని, నానాటికి జీవనోపాధి లేక పేదరికంలో మగ్గుతున్నారని అధికారికి వివరించారు. విద్యా, వైద్య, రాజకీయ రంగాల్లో సంచార జాతులకు 5 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరారు. సంచార జాతులకు అవసరమ్యే ముడి సరుకులను రాయితీ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. వారి వెంట సంచార జాతుల వ్యవస్థాపక అధ్యక్షుడు నరేందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి రమేశ్, వెంకట్‌నారాయణ, ఎల్లయ్య, శ్రీను, రామలింగం, కురుమయ్య, వీరముష్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశురామ్‌కు వినతి పత్రం అందజేస్తున్న సంచార జాతుల సంఘం నాయకులు

సెప్టిక్ ట్యాంక్ యజమానికి జరిమానా

తుర్కయాంజాల్, అక్టోబర్ 25 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా బహిరంగంగా మురుగునీటిని వదులుతున్న సెప్టిక్ ట్యాంక్ యజమానికి మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి రూ. మూడు వేల జరిమానా విధించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయాంజాల్, అక్టోబర్ 25 : తుర్కయాంజాల్, ఇంజాపూర్ సబ్‌స్టేషన్ల పరిధుల్లో సాధారణ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఇంజాపూర్ సబ్‌స్టేషన్ ఏఈ రాములు తెలిపారు. మునగనూర్ ఫీడర్ పరిధిలోని బ్యాంక్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రామానుజనగర్, మల్లికార్జున నగర్, యాదాద్రినగర్, ఆదర్శనగర్, వడ్డెర బస్తీ, ప్రగతినగర్, శనేశ్వరాలయం, అంజనాపురికాలనీ, గణేశ్‌నగర్, శివసాయినగర్ కాలనీల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

విద్యారంగాన్ని ప్రభుత్వం పటిష్ట పరచాలి

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్

కడ్తాల్, అక్టోబర్ 25: ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్ట పరచాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధితోపాటు ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం యూటీఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించి, పీఆర్సీ వెంటనే అమలు చేయాలని తెలిపారు. అనంతరం యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జంగయ్య (కడ్తాల్ బాలుర ఉన్నత పాఠశాల, హెచ్ఎం), ప్రధాన కార్యదర్శిగా శంకర్‌నాయక్, ఉపాధ్యక్షులుగా మల్లయ్య, కౌసల్య, కోశాధికారిగా సత్యనారాయణ, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా కౌసల్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా కృష్ణ, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా విజయ్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రహీంపాషా, వీవోటీటీ కన్వీనర్‌గా రఘుపతి, కాంప్లెక్స్ కమిటీ కన్వీనర్లుగా మూర్తి, రవి, రాజు, జిల్లా సభ్యులుగా భాగ్యలక్ష్మి, భీముడునాయక్, రవీందర్‌రెడ్డి, రఘుపతి, బీరప్ప, కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయురాలి డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి

మండల విద్యాధికారి పాండుకు వినతిపత్రం అందజేస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌రాథోడ్, సంఘం నాయకులు

ఆమనగల్లు, అక్టోబర్ 25 : ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఇటీవలే అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని అన్నారం స్కూల్‌కు డిప్యుటేషన్‌పై వెళ్లిన వ్యాయామ ఉపాధ్యాయు రాలు జ్యోతి డిప్యుటేషన్ వెంటనే రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌రాథోడ్ ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ఎంఈవో పాండుకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో గిరిజన సంఘం నాయకులు శ్రీనూనాయక్, రాజ్‌కుమార్, కిషన్‌నాయక్, భద్రు నాయక్ తదితరులున్నారు.

జేసీబీతో చెట్లను తొలగిస్తున్న నాయకులు

కంప చెట్ల తొలగింపు

మాడ్గుల, అక్టోబర్25: మండలంలోని తోడేలుగుండు తండా నుంచి సంద్రాలగడ్డ తండా గ్రామపంచాయతీ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను జైపాల్‌నాయక్ ఆధ్వర్యంలో జేసీబీతో చెట్లు, ముండ్ల పొదలను తొలగించారు. కార్యక్రమంలో దేశ్యానాయక్, శ్రీనూనాయక్, పంతూనాయక్, పత్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న ఏడీఏ సుజాత

కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

యాచారం, అక్టోబర్ 25 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వ హించాలని అగ్రికల్చర్ ఏడీఏ సుజాత అన్నారు. మండలంలోని యాచారం, చింతపట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. కేంద్రాల వద్ద వసతులు కల్పించాలన్నారు. యా చారం, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో చింతపట్ల, నందివనపర్తి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి హరినాథ్, సిబ్బంది ఉన్నారు.

అధ్యాపకుడికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం రూరల్, అక్టోబర్ 25 : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్న చింతల రాకేశ్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు వరించింది. ఈ సందర్భంగా రాకేశ్‌ను శుక్రవారం డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సురేశ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ఆమనగల్లు, అక్టోబర్ 25 : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మికులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వగ్గ రవి, హంసమ్మ, యాదమ్మ, సురేశ్, శ్రీను, సుగుణమ్మ, విజయ్, గోపాల్, పట్టాభి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

టీజీఐఐసీ చైర్‌పర్సన్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

షాబాద్, అక్టోబర్ 25: తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీఐఐసీ)చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డిని శుక్రవారం నగరంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. షాబాద్ మండలంలో కంపెనీల ఏర్పాటుకు మాచన్‌పల్లి గ్రామ రైతులు భూములు ఇచ్చారని తెలిపారు. అందుకోసం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, డంపింగ్‌యార్డు, క్రీడలకు స్థలం ఏర్పాటు చేసేందుకు మూడు ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. వీరి వెంట మాచన్‌పల్లి గ్రామస్తులు రాంరెడ్డి, సత్తయ్య, గిరీశ్‌కుమార్‌గౌడ్ తదితరులున్నారు.

ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్, అక్టోబర్25 : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధిపై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా డీఎం శైలజకుమారి ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఉన్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోసం మహిళలకు 2 సంవత్సరాల కాలం పాటు శిక్షణ ఇస్తామని చెప్పారు. శిక్షణ కాల పరిమితిలో ఉచితంగా భోజన సౌకర్యం, వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు ఆధార్‌కార్డు, కుల, నివాస ధ్రువీకరణ పత్రం, 10వ తరగతి, ఇంటర్‌కు సంబంధించిన మార్కుల మెమో, రెండు పాస్ ఫొటోలతో పాటు జత పరచి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇందుకు https//chfw. telangana. gov.in/anmappdo ద్వారా ఈనెల 29వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన తరువాత ప్రభుత్వం నేరుగా ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని చెప్పారు.

ఐటీఐలో ప్రవేశాలు పొందండి

షాద్‌నగర్, అక్టోబర్25: షాద్‌నగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 30 వరకు ప్రవేశాలను పొందేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఎంసీ ద్వారా ప్రవేశం పొందేందుకు 5 సీట్లు అందుబాటులో ఉన్నాయని, మోటర్ మెకానిక్‌లో 3 సీట్లు, డీజిల్ మెకానిక్‌లో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని, 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తికలిగిన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు షాబాద్‌లో మెగా రక్తదాన శిబిరం

షాబాద్, అక్టోబర్ 25: నేడు షాబాద్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సీఐ కాంతారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం 9గంటలకు మండల కేంద్రంలోని నరెడ్లగూడ రోడ్డులోని ఎంఎస్ గార్డెన్‌లో పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ప్రారంభించనున్నట్లు చెప్పారు. అన్ని గ్రామాల నుంచి యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ఆదిబట్ల, అక్టోబర్ 25 : తాళం వేసిన ఇంట్లోకి చొరబడిన దొంగలు రెండు తులాల బంగారం, యాభై వేల నగదును అపహరించారు. ఈ ఘటన ఆదిబట్ల ఠాణా పరిధిలో శుక్రవారం జరిగింది. సీఐ రాఘవేందర్‌రెడ్డి కథనం ప్రకారం..తిరుమలనగర్‌కాలనీకి చెందిన పోల్ కృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 16న జిల్లెల్లగూడకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొ